ఆంధ్రభూమి వినోదవిజ్ఞానసంచిక

ఆదివారం 10-3-1968

పెద్దకథ

(సుడిగాలి)

కుమారి పొందూరు మహేంద్రమణి

పెద్దపెడు జబ్బుతో మంచాని కంటుకు పోయిన భర్తను, కనీసం ఒక్క పూటకూడా కడుపునిండా అన్నంపెట్ట లేని దౌర్భాగ్యుడై నటి తన కడుపున పుటి చిక్కిశల్యమైన తన ఆరేళ్ళ కూతుర్ని చూచి వూహాందని ఆలోచనల్లో పడ్డాడు రాజారావ .....

తనకెదురు యింత దుర్గతి పట్టింది? అయినా తనకెందుకు యింత పట్టుదల? న్యాయంగా జీవించడానికి ఈలోకంలో చోటెక్కడుంది? మరొకరి పరాయణమే లేకుండా కుటుంబాన్ని కాపాడు కోవాలంటే, ఈ రోజుల్లో పాధ్యమవుతుందా?...మరి తనుకూడా బాలుగు ఇంగ్లీషు ముక్కలు చదువుకున్న వాడైకదా! అతో యింతో లెఖ్ఖాడోఖ్ఖా చేసుకుతోయే తలివితేటలూ, సామర్థ్యం వున్నవాడైనా తనవెన్నూ ఎంత ప్రార్థించి ఆశయించినా, బాలుగు కాళ్లు గడిచుకొని పొట్ట పోసుకొనటానికు సవినీ యివ్వరే! మెట్రిక్ పాసయినా తనతోటి పి. యస్. ఆర్. తనకన్నా అల్పాంగా కాలంగడుపుతున్నాడే! తనక్కున్న తెలివితేటలుకూడా లేవుగా! ఎప్పుడు చూచినా వస్తుతూ, కుళ్ళుతూ పాపం వీరాలు నవుతుతూ మంచి వుపాధిగా వుంటూడే! ఇదా అతని మట్టూ నలుగురెదుగుడు వుండనే వుంటూరు-మరి తనకన్నా అతనిలో గల ప్రత్యేకత ఏమిటి?...అంతరాత్మ వికటంగా నవ్వింది...ఓరి పిచ్చివాడా అందరూ నీలాగే శ్రీరంగనీతులు చెప్తూ కూర్చుంటూంటే దొరికిన చోటల్లావ్యవహారాలే సంపాదించి కూడ పెట్టేదెట్లా-న్యాయమో అన్యాయమో ఎవరికి కావాలి?...కావలిసిందల్లా డబ్బూ-పోనీ మాత్రమే యీ ప్రపంచానికి ...మరి నీకు కావలిసిందల్లా న్యాయం, ధర్మమేగా!...అయితే పోరుమూసుకుని అనుభవించరాగా కాళ్ళకత దరిద్రాన్ని... నీమూలంగా నీ కుటుంబ ఖర్చంకూడా యింతే!!!...జరుగుతున్నది మరోమారు శఖంతో పూదివట్టయింది రాజారావ్‌కు పైతన్యం కల్గిందిరాజారావ్‌కు ... అవును. మువ్వాటికీ మువ్వన్నది నిజం! నేనెందుకుకింత దరిద్రాన్ని అనుభవించాలి? నాకేమున్నా తలివితేటలు తక్కువా? నేననుభవించినదే కాకుండా, నాకళ్ళముందు నాకెక్కలమీద ఆధారపడ్డ మరో రెండు ప్రాణాలు అలమటించి పోతున్నాయే! దీనికంతా కారణభూతుడు తనేగా? ఒకళ్లు చస్తూవున్న పేరానికి మరొకళ్ళాశిక అనుభవించడి? వీలేదు...అలా జరగటానికి వీలేదు... ఎన్నాళ్ళని కళ్ళతోచూస్తూ వీళ్ళని దుఃఖపెట్టాలి ... ఒక్కసారిగా తన ప్రాణంపోయినా తనకింతటి బాధలుండవనే! ఇంతటి దుర్భరమైన దరిద్రమూ...తమ తనిన పేరమేమిటి? ఇంటి కాళ్ళకి పరిగా అడ్డై యివ్వనందువల్ల, వాళ్ళు వెళ్ళగొట్టారా-అవును మరి. తన కంత శాపాలెక్కడిది? పరుచుకొటానికి పిక్కబట్టలు లేక, చలికి కారదా పనకా పడికోపోయినా రే!... హా! పరమేశ్వరా! ఏమిటి తనకీ దుర్గతి? ఇంటి చుట్టూ వునల మురుగునూలువనుండి వచ్చే దుర్వాసన!...ఊఁ ... ఒక్కదానికివగా తం అదృష్టం వంతుణ్ణి! ... ఒక వైపుమంది వచ్చే దుర్గంధాన్నిమరో వైపుమంది వీలేగాలి నువ్వొక్కదానివే యిక్కడెందుకున్నావు అన్నట్టు తనతో కొట్టుకుతోంది-జీవితంలో మేలుగా తనవేదే అదొక్కటే జాగ్రతమేగా!... తన విచిత్రమైన పరిస్థితికి నిరసగా నవ్వుకున్నాడు. గడి లాగటానికి కూడా శాపాతులేనిశాను. డాక్టరు చేలా తిమకువచ్చి మందిప్పించాలి? అయినా డబ్బిసానన్నా డాక్టరు యిలాంటి వదేలికి వస్తారా! పిలిస్తే రెండు తగినమ్ముదామన్నా ఒక్క పాలుగడాలు వచ్చే వస్తువేమిమిగిలింది? వున్నవన్నీ యిదివరకే దాటిపోయి వాయిగా!...ఏమిటి యిప్పుడుకర్తవ్యం తనవంటి దౌర్భాగ్యులు ఎంతమంది వుండవచ్చు యీ విశాల ప్రపంచంలో ప్రుంగి ప్రుళ్ళి క్షీణించి పోతూ? అయినా యింతటి దారిద్ర్యం ఎవ్వరికీ లేదేమో!-తనవే దేవంగా భావించి పూతించి. తనతోపాటు దారిద్ర్యాన్ని అనుభవిస్తూ కాలం వెళ్ళబుచ్చుతూవున్న భార్యకు "అయ" అని డాక్టరు మెల్లగా బయటపెట్టి జాగ్రత వడమని హెచ్చరించాడె!!...అది శాస్త్రా దాటి వినండి మీ మొండిపట్టుదల వదలి!-నన్ను బతికించేందుకు కాకపోయినా కనీసం ఆ పసిదానికి గుప్పెడు మెతుకులు పెట్టడానికైనా కాపాలిగా. నూడండి ఆ పసిది ఎలాఅయిపోయిందో! అదిచేసిన తప్పేమిటి? ఆకలి!...ఆకలి!! ...ఆకలి!!! ... అనేదాని మాటలు వినలేక బాహ్యాదయంతరుక్కు పోతుంది ...మీరే చెప్పండి నన్నేమి చెయ్యమంటారు?—ఈ కడుపు కోతమళరించలేమ...భర్త రెండురోజులూ పట్టుకుంది ...అమె కళ్ళముందే భారాపాతంగా ప్రవహించిన వెచ్చటినీరు అతని రెండు చెంతలూ తడిపివె-లోకుకు పిక్కుపోయిన ఆకళ్ళల్లోయిక మిగిలిందేమీ లేదనిపిసోంది; "వెరే ఆలోచనలు చేయకుండా భగవంతునిపైనే భారముంచి ఆగుట్టో డబ్బాలో వున్న పసుపుకొమ్ము తీసుకువచ్చి, మీచేతుల తోనే అది బావిళ్ళోకట్టి, యీ మిగిలిన పవిత్రమైన మాంగల్యాన్ని తీసుకువెళ్ళి ఎక్కడ కా తెగనమ్మి ఆ వచ్చినదానితో ఇట్లోకి కొమామలు పట్టుకువచ్చి ముందు ఆ పసికూనని బతికించే ప్రయత్నం చేయండి!...నా మాటవినండి!!... వెళ్ళి త్వరగా రండి!!! ...నాకొరకు కాదు. ఆనొరులేని పసిదాని కొరకు...అయినా మెక్కడైనా యిక పట్టాడక లేక పోయింది.

"బాబ్బా!...బువ్వ...అమ్మ లేవమను" అంటూ అస్పటిదాకా తల్లి దగ్గరే మలకమంచం కాళ్ళకట్టన పడుకొన్న వనజ మెల్లిగా లేచి తండ్రి భుజాన్ని పట్టుకునికుదిపింది - రాజారావ్‌కు ఒక్కసారి పైతన్యం కల్గినట్లయింది. కూతుర్ని చేతులోకి తీసుకొని హృదయానికి హత్తుకున్నాడు. పైనున్న తుడుగుడ్డతో ముఖం తుడుతుకుని పంటిట్లోకి వెళ్ళి మరుక్షణ లోపే ఒకచేతో పసుపుకొమ్ము మరొకచేతో దారపువుండ పట్టుకుని మళ్ళీ మంచందగ్గరికి వచ్చారు. గుడ నిండా నీరు తెచ్చుకుని తన చేతిలోని భార్యమెడలో పసుపు కొమ్ముని కట్టి పసుపుకుమ్ము తెనులతో మెడలోని పవిత్రమైన మాంగల్యాన్ని తీసుకుని త్వరలో పవిత్రనటూ బయటికి నడిచాడు రాజారావ్. ఆ మంగళాన్ని విడదీస్తున్నప్పుడు బలవంతంగా ఎవరి

(మిగతా 6వ పేజీలో)

అన్న ప్రాశనం

కథానికి

తూర్పుబాకిట్లో మొలచి ఎదిగి పెద్ద దయిన వెలుగుమొక్క మరొ ఊడల్లా ఊరడతటాపాకింది. వెలుక్కి పాలపా రెక్కలతో దరగా నడుస్తోంది.

సీతాపతి ఇవాళ ఆఫీసుకి ఆలస్యంగా వెడుదామనుకున్నట్టున్నాడు. చుట్టు పక్కలా ఆఫీసు ప్రేళ్ళ దొంతర పేర్చుకుని కూర్చున్నారు. గాలికి కాగితాలు రెపరెపలాడు తున్నాయి. ఆ చప్పుడు వింటూ మధ్యమధ్య సంగీతవిద్వాంసులు తలూపినట్లు హుషారుగా ఈల వేస్తున్నాడు.

ఆయన ఆఫీసుకి తొందరగా వెళ్ళకపోవడానికి తనవనిముగించుకుంటుంది. స్నానం అది ముగించుకుని నుదుటి వంట చేయడం, తరువాత పూజ చేసుకోవటం సీతకు ఎప్పట్నుంచో అలవాటయిపోయింది స్నానం చేయడం మరీ అంతగా ఆలస్యమయినపుడుముందుగా పూజ ముగించుకొని తరువాత వంట చేస్తుంది. కొందరు యిటువంటి పని అటు పూజ చేసుకోవడం రెండు ఒకేసారి చేయటారు సీత అలాంటి వాళ్ళను దరిమిలాన చూస్తుంది. తనకు మాత్రం సవ్వదు. ఎవరైన కారణం అడిగితే రెండు ఒకేసారి మొదలెడితే రెండు పనులుకూడా అసంపూర్తిగా ఉంటాయంటుంది. అటు కుపటిమీద అన్నం ఉడుకుతుంటే ఇటు పూజ పని చేసుకోలేనంటుంది. పూజ చేసుకుంటున్నప్పుడు అన్నంపొంగుతో దని లేవాలి లేదా కుపటి ముందున్నప్పుడు అయ్యో పూజ పూర్తవలేదే! అని లేవాలి. లేదే అన్నం మాడుతుంది. మాడిన అన్నం తినటం సీతా పతికి యిష్టముండదు. అందుకని ఒకేసారి రెండు పనులు చేసుకోలేనంటుంది.

తన అలవాటు ప్రకారం ఈ రోజు కూడా వంటపని ముగించుకుని పూజ గదిలో వెడుతోన్నట్లు పున్నపాలిచిన పాలు. పక్క పసుపు కుంకుమ. వీలూ జనం తీసుకుని బాకిట్లో ఉన్న తులసి తోటవైపు నడిచింది.

ఎండాదావనంలోఉన్న తులసీ మొక్క కాగా ఎదిగింది. రెమ్మలు విడిచింది. కొపల్లో చివర కాయలు కాచింది.

సీత ముందుగా తులసి మొక్కకి తను వెంటతెచ్చిన పాలు పోసింది. తరువాత పసుపు కుంకుమతో పూజించి చక్కెర కలిపిన పాలను నైవేద్యంగా పెట్టి పదతడాలు పూర్తిచేసింది. తన వెనకేఉన్న మూడేళ్ళ-పార్వతినిచూసి నవ్వింది

ఇంట్లోకి తిరిగివస్తూ వెండి గిన్నెలో ఉన్న పాలను పార్వతికిచ్చింది.

"పూజచేస్తే ఏమొస్తుందమ్మా!" అంది పార్వతి తలవెనకాల నడుస్తూ

"ఏమని చెప్పాలో తెలియటంలేదు సీతకి ఏ విధంగా చెపితే కూతురికి అర్థమవుతుందో తోచలేదు.

"అమ్మా! చెప్పవే పూజచేస్తే ఏమొస్తుంది?" రెట్టించి మళ్ళీ అడిగింది.

"పూజంటే ఏమిటో తెలియనిదానికి పూజ ఎందుకు చెప్తారో అని ఏమని చెప్పగలు?" అంది.

"పూజంటే ఏమిటో చెప్పవా? ముందు తులసి చెట్టుకు నీళ్ళుపోసి కుంకుమ బొట్టుపెట్టి పూలదండ వేసి కళ్ళు-మూసుకుని చేతులు కోడించి దానిచుట్టు తిరగడమేగా?"

"ఇవన్నీ నీకేలా తెలుసు?"ఆశ్చర్యపోయింది.

"మనుగు చేస్తుంటేరోజు చూస్తున్నానుగా."

కూతురి అవాబుకి మెచ్చుకుందిసీత.

"పూజచేస్తే ఏమొస్తుంది?" మరిచిపోయిందనుకున్న మాట మళ్ళీ అడగడంతో ఏమని చెప్పాలో తెలియక మీ బాన్నగారిని అడుగు అని తమతప్పించుకుంది.

"నాన్నా" అంది పార్వతి ఆఫీసు వెళ్ళ కొందలో కూర్చున్న తండ్రి పక్కనచూస్తూ.

"ఏమిటి?" కూతురువైపు చూడకుండానే తన పనిలో తీవ్రమయిన సీతాపతి నవిగాడు

"పూజచేస్తే ఏమొస్తుంది?" మళ్ళీ అదేమాట అడిగింది.

ఆఫీసుని చూసుకుంటున్న సీతాపతి చటుక్కున తలెకాడు. కూతురు ఆశగా తనవంకే చూస్తుండడం గమనించి ఏమిటో చెప్పావా?" అన్నాడు.

పార్వతిలో ఉత్సాహం పెరిగింది. తండ్రి ఏం చెబుతాడో వినాలనున్న కోరికతో ఎక్కడ కూర్చుంది.

"పూజచేస్తే పాప కోరికలు నెరవేరుతాయి. మనకు అన్నివిధాల కలిసి వస్తుంది." కూతురికి తెలివితక్కువతో వివరంగా చెప్పాలనుకున్నాడు సీతాపతి.

కూతురు యిలా ఏదో అడగడానికి తటపటాయిస్తుండడం చూసి అత అన్నాడు

కోరికఅంటే—మనవు మూడుళ్ళ సైకిలు కావాలన్నావుగా!"

"యింకా పెరిగిన గొప్ప, బాట్టు" తండ్రి మాటకు మధ్యలోనే విరిచి తను పూర్తి చేసింది పార్వతి.

"ఆ! సరిగ్గా అదే!"

"ఇవన్నీ ఎప్పుడు తెస్తావుకావాన్నా?"

"తెస్తానమ్మా! తెస్తాను."

"అమ్మ ఏదో కావాలి తెలిపితే తొందరగా తెస్తావు వేవెప్పుడో చెప్పాను తెమ్మని"

"ఏం తెచ్చారే తొందరగా?"అంటూ సీత వంటిట్లోంచి ఇవతలికి వచ్చింది.

"మొన్న తేలేదు! పబ్బు. పెనగపిండి యింకా ఏవేవో వంచిపించా" కూతురు తెలివికి మెచ్చుకుని ఎత్తుకుని ముద్దు పెట్టుకుంది.

"మూడుళ్ళ సైకిలు ఎప్పుడు తెస్తావునాన్నా?" అంది.

"పార్వతి పొగ్వతి!"

ఎదురింటివాళ్ళ పిలుస్తున్నదని మనమటి తట్టికా చెవులకు ఆ పిలుపు వినిపించినా తండ్రి ముందుమంచి కదలలేదు. గేటు తలుపు తెరుచుకునిఆరేళ్ళ శాంత పరుగెత్తుకుంటూ యింటోకి వచ్చింది. పార్వతినిచూసి చిన్నగా నవ్వింది. పార్వతిని రమ్మన్నట్టు మెళ్లిగా సైగచేసింది.

పార్వతి మాత్రం కదలలేదు.

"వెళ్ళు ఆడుకోవడానికి శాంతపిలుస్తోంది" అన్నాడు కూతురు వంక చూస్తు.

"శాంతా! నీ మూడుళ్ళ సైకిలు ఒకపారి మా పార్వతికివ్వు. కాస్సేపు తిప్పుకుని యిస్తుంది." అస్పటికప్పుడు కూతుర్ని సమాధాన పరిచినట్టు అన్నాడు.

"సరేనండి" అందిశాంత.

"తొందరగానా పార్వతి! లేకుంటే మా తమ్ముడు లేస్తాడు. వాడు పడుకుని లేచేలోగా మనం ఆడుకుందాం. వాడు లేచాక పడుస్తాడు."

అయినా పార్వతి కదలలేదు.

"వెళ్ళవే! అది అంతగాపిలుస్తోంది"

"శాంతా! నువ్వెళ్ళు నేనురాను," అంది పార్వతి.

"ఇంకొప్పుడయినా నీ దగ్గరకొచ్చి సైకిలివ్వమంటే ఇవ్వకు శాంతా!" అంది సీత కోపంగా

పార్వతి ముఖం చిన్నబోయింది ముఖం తేలుపరించింది. కన్నీళ్ళు జలజల రాలాయి

"అది వెళ్ళాక ఇంక వీడు పెడుకు అంది కూతురివంక చూస్తు "మరేమో! నేను ఎప్పుడో కావాలి అడుకోవడానికి రమ్మంటే నాళ్ళతమ్ముడు పడుస్తాడని వాడితో నే ఆడుకుంటానని రానని చెపుతుంది ఇప్పుడేమో తమ్ముడు నిద్రపోయాడని ఆడుకోవడానికి రమ్మంటుంది వెడితే ఎంతసేపూ తమ్ముడితో ఆడుకుంటు ది తప్ప నాతో ఎప్పుడుఆడదు. అది ఆడుకోవటానికి పిలిస్తే నేనుమట్టుకి ఎందుకు వెళ్ళాలి!" గొంతు కోపంతో కళ్ళను తుడుచుకుంటూ పంటిమధ్య పెళ్ళకళ్ళను బిగిస్తూ శాలిపెలితో వేలు పేసి రామ్మంది.

"అమ్మా" అటూ ఆప్యాయంగా వెంటతిరిగే కూతురి మనస్సులోయిన్ని భావాలుంటాయనుకోలేదాత్మ. తన కన్న చిన్నదయినా కూతురి తెలివికి మెచ్చుకుంటు దగ్గరగా వెళ్ళి కూతుర్ని దగ్గరకి తీసుకుంది

"నాన్నా మో చిన్నసైకిలు కొనివ్వడు. ఆడుకోవడానికి వీలేదు. శాంతకున్నట్టు తమ్ముడుకూడా లేదు అమ్మా సైకిలొద్దుగాని తమ్ముడ్ని కొని పెట్టమనవే?"

తల్లి తండ్రి యిద్దరూ చిన్నగానవ్వుకోవడం చూడలేదు."నాకు చిన్న సైకిలొకటి కొని పెట్టమని చెపుతికి దండం పెట్టుకో" అని కూతుర్ని పనుచాయించింది.

భోజనం ముగించి తండ్రి ఆఫీసుకి వెళ్ళేవరకు తప్పుకుని తిరిగింది. ఆ రోజుకూడా సైకిలు లేదన్న కోపంగా కూతురు తమ్ముడు కావాలి అన్న కోరిక పార్వతిని ఆలోచించింది.

ఆ రోజు లగాయితు మరుసటి రోజులో తమ్ముడుకావాలి అన్నకోర్కెను సైకిలు కనబడనీయకుండా లోలోపల అణచి రోజు పొద్దున్నే దేవుడికి దండం పెట్టేది.

"ఇన్ని రోజుల్నుండి అడుగుతున్న చిన్న సైకిలే కొని చేవడంలేదు." ఇంక తమ్ముర్ని మాత్రంకొనితెస్తారన్న నమ్మకం లేదా చిన్నారి మనసులో.

"సైకిలుకంటె తమ్ముడిధర ఎక్కువ యినా రోజుల్నుండి పూజకోసం పేరు పెట్టాలో ఆలోచించలేదు. ఆ తను చెప్పాడు-తమ్ను చెప్పనివ్వడు.

ఆయన మంచి పేరుతో పిలుస్తారని సీతకు తెలుసు. మూడుపూలా కంటె ఎక్కువ పూజే ఆయన ఆపిహ్యించుకుంటారు. అందుకనే పెద్దమ్మాయిని పార్వతి అని పిలిచారు కారణాలవాడు. ఆ పాడు కూడా యిలా తంటు పేరేం పెడదా మంది అంటే పట్టాడ లేదు. తనే కల్పించుకుంటే పిల్లాల్లు వంకలు తీశారు.

ఈ కారణాలవాడు కూడా వచ్చిన అతిథుల్ని పవ్వుతూ ఆప్యానించిపిమరో పక్క ఏ పేరు పాపుటుంది. అన్న ఆలోచన సీతాపతికి లేకపోలేదు. కారణాలనివచ్చిన పాళ్ళందరూ పలహారం ముగించుకుని హాలులో కూర్చున్నారు.

సీతాపతి తన రెండవ కూతుర్నిచూపికి అని పిల్చేడు.

పాట కచేరి మొదలయింది.

హిందోళ రాగంలో మధురమైన వీణ రాగం పన్నగా సున్నితంగా పాట్యం చేసింది.

రాత్రి ఎనిమిదయింది.

"అమ్మా! కాసు నిద్రపోస్తున్నదే" అన్నది నాలుగేళ్ళ పార్వతి.

"ఇంకొంచెం పేపుండమ్మా! పరుపు

(మిగతా 4వ పేజీలో)

మేడారం సమ్మక్క జాతర

మేడారము గ్రామము, వరంగలు జిల్లా ములుగు తాలూకాలోవరంగల్లు పట్టణమునకు 64 మైళ్ళ దూరములోగలదు. కాకతీయ రాజుల పాలనలో నిర్మించిన అన్నవరము రామప్ప భువపురం, పరస్నులు. రామప్ప దేవాలయము యీ తాలూకాలోనే గలవు. యీ తాలూకాలో బహు విశాలమైన అడవులుకలవు.

సమ్మక్క పారలమ్మ ఉత్సవములు రెండు సంవత్సరములకు ఒకపారి. మాఘశుద్ధ పౌర్ణమి ముందువచ్చు బుధ,గురు శుక్రవారములు జరుగుతాయి. ఇది కోయ దేవత ఉత్సవము, ఈ ఉత్సవం జరిగే ప్రాంతానికి "వంగిడి" అని పేరు జార్లాపూర్, ముత్తాపురం, గోవెపల్లి, వెంగళాపురం, పడిగాపురం, కన్నెపల్లి పూరట్టం, కాల్వపెల్లి గ్రామాలన్నిటిని కలిపి వంగిడి ప్రాంతం అని వ్యవహరిస్తారు. మేడారు గ్రామంలోసమ్మక్క కన్నెపల్లి గ్రామంలో పారలక్కలను కొలుస్తారు.

దేవతలుగా వెలసిన ఈ ఇరువురు కూడా కొలుత మానవ మాత్రులే అయితే మహామాన్యులైన ఈ మహాప్రతివ్రతలు మరణానంతరం దేవతలై వెలసిరారు.

ఈ సమ్మక్క, కోయలలో రాజవంశమైన "చందా" వారి ఇంటి కోడలు ఇప్పటికి; యీచందావారికి లోంబాయి రాష్ట్రంలోని చందాజిల్లా మాజ "చందా" రాజా, "బరా" రాజాలకు బస్తర్ స్టేటులోని బస్తర్ రాజాలకు బంధుత్వం కలదు. కోయలలో రాజవంశంవారు జాతీయ పూజారులు చందా "మహాంకాలి" బస్తర్ "మాహులి" దేవరలకు యీ రాజవంశమే పూజారులు సమ్మక్క వారి యింటి ఆడపడచు. భర్త పగిడిద్దరాజ్ కూతురు పారలమ్మ "కాక"వారి ఇంటి కోడలు చరిత్రనుబట్టి చూచినా, స్థలపురాణాలనుబట్టి చూచినా కోయ ప్రాంతమైన ఈ వంగిడి పట్టినంతటిని ఒకప్పుడు పగిడిద్ద రాజనే కోయరాజు పరిపాలించిన విషయం వాస్తవమే సమ్మక్క భర్తయే ఈ పగిడిద్దరాజు అయన పూర్తి పేరు పగిడి ఇద్దరాజు ఈ పేరు కాలక్రమానపగిడిద్దరాజుగా మారినది. సమ్మక్కకు కూతురు జన్మించిన తరువాత భార్యాభర్తలమధ్య ఏవో విభేదాలు తలెత్తినందువల్ల పగిడిద్ద రాజు ప్రజావంచెళ్ళిపట్టు తూప్రాంతంలో చాడుక ఉన్నది. ప్రక్కన పర్వతపాలాలాలో గిరిజన ప్రాంతమైన కురుదు పట్టలో పునుగొండ గ్రామంలో ఇప్పటికీ పగిడిద్దరాజు జారతజరుగుతుంది

భర్తమ ఎడబాసినతరువాతసమ్మక్క సమీపంలోని మేడారం కొండపి వెళ్ళి కూర్చొని ఆహారాత్రులు మహాశక్తిని కొలిచివదని ఈ ఉపాసన ఫలితంగా జగజ్జాత ప్రత్యక్షమై ఆమెకు కొన్నిమహిమలు ప్రసాదించినదని చెబుతారు.

సమ్మక్క కూతురు పారలమ్మ వివాహము కన్నెపల్లి "కాక" వంశజునితో జరిగినది. తల్లి అనంతరము పారలమ్మ కూడా శక్తి ఉపాసన కొనసాగించినందున ఆమెకుకూడా కొన్ని మహిమలు లభించినవి. "కాక" వంశంవారు కూడా పారలమ్మ తమయింటి దేవతగా కొంచి మహసంపదలతో తులతూగినవాడు "కాక" వంశంవారు "చందా" వారు యిప్పటికి ఆ ప్రాంతములో అమవంశికంగా గ్రామాధికార్లుగా యున్నారు. కోయల్లో యీ రాచవంతతి కోయలె ములుగు సర్వంపేట, బూర్గంపాడు వగైరా అడవి ప్రాంతములలో గ్రామాధికార్లుగా యున్నారు ప్రస్తుతము పారలమ్మ వంశమునకు చెందిన "కాక" లత్మమ్మ ప్రస్తుతం "వంగిడిపట్టి"జార్లాపూర్ పంచాయతీలోగ్రామ సర్పంచులుగా ఉన్నారు ఈమె సోదరుడు ఖమ్మంజిల్లా మాసూరు తాలూకా వెంకటాపురం పంచాయితీ సమితి ప్రెసిడెంటుగా ఉన్నారు. యీ సమ్మక్క పారలమ్మ దేవతలను కొలిచిన కుటుంబాలవారు సుఖసంతోషాలతో తులతూగుతూ ఈ ప్రాంతం ప్రజల విశ్వాసం వంగిడి ప్రాంత ప్రజలుకూడా సమ్మక్క పారలమ్మలకు తమ ఆపదలలో మొక్కి సుఖపడటం మూలంగా యీ సమ్మక్క పారలమ్మలు దేవతలు ఖ్యాతి లభించినది దేవర చెప్పువారలు తంత్రవాదులు, మంత్రవాదులు. యీ ప్రాంతానికివచ్చే బయటి వ్యాపారులు దేవతలను గురించి ప్రచారం చేసారు యీ జాతర తెలంగాణాలోనే ప్రథమ శ్రేణికి చెందిన జాతరగా ఖ్యాతి గాంచినది యీ సంవత్సరము దాదాపు 3 లక్షలమంది ఈ జాతరకు వచ్చారు యాభై వేలకు పైన ఎద్దులబండ్లు వచ్చినవి. ఆర్ టి సి వారు నడిపిన బస్సులకు దాదాపు 120 వేల రూపాయలు కాన్సిలకింద లభించినవి. ఒక మరిగుండము ఏమీలేని యీ అడవి దేవతలకు విగ్రహాలులేని చెట్టుగుట్ట గద్దెలుగల యీ దేవతలకుకామగలుగా లక్షా యిరవై వేల మూడువందలడెబై రూపాయల ఆదాయం వచ్చినది 5,968 రూపాయిల జాతరలో దుకాణాలపై పన్నులు వసూలు అయినవి.

ప్రయాణ సౌకర్యాలు

పాన్నగొండమండి పఖిరి వరకు ఆర్.టి.సి బస్సులుకలవు. పఖిరవాగు వద్ద బస్సు దిగినచో లారీలు ప్రయివేటు బస్సు సౌకర్యాలుకలవు 16 మైళ్ళు యీ దారిలో వెళ్లాలి.

పటూరు జాగారంమండి కాజ్వాయి "పఖిరి"వరకు ఆర్. టి. సి బస్సులు గలవు. యీ రెండు స్టేజీలలో మొదటి స్టేజి కాజ్వాయిలో దిగిన మేడారం 10 మైళ్ళుగలదు ఇక్కడమండి ఎద్దులబండ్లలో కాలినడక మాత్రమే వెళ్లాలి. ఎద్దులబండ్లు శింగారం. కాల్వపెల్లి. పూరట్టం మీదుగా కొండాయ మల్యాల పూరట్టం మీదుగా వెళ్ళవలసిఉంటుంది. వరంగల్. కరీంనగర్. ఖమ్మం. బస్తర్. చాందా అదిలాబాద్ మెదక్ హైదరాబాద్. నల్గొండ జిల్లాలనుండి పైరూట్ల మీదుగా యాత్రికులు వస్తారు. రోడ్డు సౌకర్యములేని మూలంగా బాటు చార్జీలో ప్రయాణం చేసినందువల్ల దుమ్ముదూళితో మేనలిండిఉన్నందున జంపన్న వాగులో స్నానం చేసి దేవతలను దర్శించుకుంటారు.

జాతర

బుధవారంరోజు పారలమ్మ దేవతకు "కన్నెపల్లి" గ్రామంకుడి ఒక భోనముకుండను కెమిలి యీకల కట్టకట్టిన జండా డోలివాండు వాయిద్యము వాయిస్తుండగా మేడారం గ్రామానికి తీసుకొని వస్తారు.

సమ్మక్క దేవతకు వారం రోజులు ముందునుండే "సుండెమెలుగుడు" అనే పండుగలుచేస్తారు. బుధవారంరోజు దేవతకుయిట్లో (దేవరగద్దెమీద యుంచిన దేవరకుండ ఒక ప్రత్యేకపు యిట్లో యుంచుతారు) భోనం తయారు చేసి

(మిగతా 6వ పేజీలో)

బి. రామలింగం

నాణ్యత నమ్మకాన్ని కలిగిస్తుంది

XXX రమ్

అతి జాగ్రతగా బట్టీపట్టి పక్వానికి తీసుకువచ్చిన మోహన్ మీకిన్ ప్రీ ఎన్పరమ్‌తో సరితూగగలది వేరొకటిలేదు

XXX RUM

మా ఉత్పత్తులు 112 సంవత్సరాలుగా సైగా అనుభవం పొందియున్నవి
మోహన్ మీకిన్ బ్రెవెరీస్ లిమిటెడ్. స్థాపితం. 1855
మోహన్‌నగర్-లోనావ్-లక్నో-కసౌలి

ఇప్పుడు పెచ్చు గుణకారిగా చేయబడింది
పురాతనమైన పేరుగాంచిన
శిలాప్రవంగ్ (ముత్యములు చేర్చబడినది)
చల్లనిది, ఉపశమనకారి, శక్తిప్రదాయిని
ప్రఖ్యాతిగాంచిన ధూతపాపేశ్వర్ ఔషధము శిలాప్రవంగ్‌లో యిప్పుడు సరిమైన పాళ్లలో ముత్య భస్మము చేర్చబడినది. అందువలన, అది పెచ్చు గుణమును కలిగిస్తుంది.
పెద్ద కెమిస్టులు మరియు డ్రగ్గిస్టులు వద్ద అన్ని చోట్ల లభిస్తోంది.
ధూతపేశ్వర్ ఇండస్ట్రీస్ లిమిటెడ్
పన్వేల్ – బొంబాయి
భారతదేశమంతటా డీలర్లు కలరు
బ్రాంచీలు మరియు డిపోలుగల చోట్లు:- బొంబాయి, సికింద్రాబాద్, పరేల్, నాగపూర్, బరేలీ, ఇండోర్, హైదరాబాద్, పూనా, బెంగుళూరు, ఢిల్లీ, బెంగళూరు
SHILAPRAVANG

అన్నప్రాశనం

(శివ పేజీ తరువాయి)

తీస్తాను" అన్నది సీత ఎవరితోనో కూర్చొనుడుతూ.

ఒక్కొక్కళ్ళే యింటికి వెడదామని తెమ్తూ పొమనుచూసినిపోదామనిఉయ్యాలపైపు వస్తున్నారు.

అచ్చం తండ్రిపోలికే అంది ఒకావిడ. "కాదు రంగు తండ్రిదీదు ముఖం తల్లిదీదు అని కళ్ళించుకుంది వాళ్ళావిడ. యింటికి వెడుతున్న వారందరూ పొవ చేతితో ఒక్కొక్క వస్తువు బహుమతి యిస్తూ వెడుతున్నారు.

తల్లి కొంగు పట్టుక తిరుగుతున్న పార్వతి "అమ్మా! ఏమిటీ ఈ గోల" అంది.

"తప్పమ్మా! అలాఅనకూడదు. మనం ఏతిస్తేనే వచ్చారు" తల్లితండ్రి ఎందుకు కంత వత్తోషంగా ఉన్నారో తెలియక తేడు పార్వతికి ఆ రోజు అంతమందితమ యింటి ఎందుకు వచ్చారో తెలిసినా విదుక్కుంది.

పార్వతితోపాటు ఆలోచన కూడా పెరిగింది. ఆ రాత్రి తోందరగా పడుకుని పొద్దున్నే అందరికన్న ముందుగా లేచి ముఖం కడుక్కుని స్నానం చేసి చెలెలితో ఆడుకోవాలని పార్వతి ఒకో తన.

అనుకోకుండానే ఊయలవైపునడిచి చెల్లెల్ని చూసింది పొవ తన కంటె వల్ల గా ఉంది. తనకు అందరూ మిల మిల మెరిసే దబ్బ పండు రంగంటారు. కాని చెలెలిరంగు నలుపు పళ్ళు బలదిరించింది. ముట్టుకో బుద్ధియ లేదు. చెల్లెల్ని చూస్తున్న పార్వతి మదిలో తలి ని గురించిన ఆలోచన చటుక్కున చోటు చేసుకుంది. తను అచ్చం అమ్మ లాగేఉంటుంది. కిల్లెలిలా కాన్నకూడా నల్లగానే ఉంటాడు".

ఆలోచిస్తూ ఆలోచిస్తూ ఆలోచించకుండా నిద్రపోయింది పార్వతి.

* * *

తమ్ముడు కాక చెలెలు పుట్టడంతో పార్వతితో నిరాశచోటు చేసుకుంది తను దేవుణ్ని కోరింది తమ్ముడి కోసం దేవుడు ప్రసాదించింది చెల్లెల్ని. తమ్ముడయినా చెలెలయినా తనతో ఆడుకోవడమేగా తనకు కావలసింది ఎవరయితేనేమిటుకి తన కేమి ? తనకు యిద్దరూ ఒకటే అని తనకు తాను సమాధాన పడింది. ఇన్నిరోజులు ఎదురుచూసి కాంత మీద అమాయకపడింది.

జానకిని ఎత్తుకోవాలని, పదో అంతు లేని అర్థంలేని కబుర్లు చెప్పాలని ఎదురుచూసి కాంత అమాయకపడేటు తను తన చెలెలితో ఆడుకోవాలని విలయినంత మట్టుకి కాంతతో తప్పుకి తిరగాలని ప్రయత్నించి చివరకు విఫలురాలయింది.

తల్లి ఎంతసేపూ చెల్లెల్ని ఎత్తుకుని తిరగడం అనలుఅంతగా తనకుచూడకపోవడం ఇవన్నీ పార్వతి మనస్సుని చిన్నబుచ్చింది.

ఎన్నో రోజుల్నుంచి మలెపూల జడ వేస్తానంటుంది కాని వేయడం లేదు. జడకు కావల్సిన మలెపూలు కొనడం లేదు. తనకా వెడుజడకి ఎన్ని మలెపూలు పడకావయని? ఎప్పుడు అడిగినా పేదో చెప్పి వేయడాయిస్తోంది. అయినా జ్ఞానకాని కేవడం తన వంతు.

"అమ్మా! పండ్రాంతి పండక్కి కాంత మల్లెపూలజడ వేసుకుంటుందటే!" తన మనసులోని మాట బయట పెట్టానని పంతోషించినా తల్లి ఏమంటుందోనని బితుకు బితుకుమంటూ చూసింది".

కూతురి మాట తీరుకి ఆశ్చర్యపడింది సీత. అయితే నీక్కూడా మల్లెపూల జడ వెయ్యమంటావు అంటేనా?

అవును అన్నట్టు తలూపింది పార్వతి.

ఆ పాయంకాలం పార్వతి అందరితోనూ ఈ మాట చెప్పడానికనిఉయలు దెరిచింది

కాంత ఆమాయ పడేటట్టు చిలువలు పలువలుచేసి చెప్పింది. 'లోకి మలెపూల జడ ఎవరికక్కావాలోయ్! మా అమ్మ సంక్రాంతి పాటికి మొగిలిపూల జడ వేస్తానంది"అని అంది కాంత.

"పార్వతి ముఖం చిన్నబోయింది. అయినా పార్వతి ఏడుపు ప్రారంభించలేదు. మెరుపులా యింకో ఆలోచన వచ్చింది పార్వతికి.

"లోడి మొగిలిపూలు అన్నీ గుచ్చుకుంటాయి. ఎవడి కావాలా మొగిలి పూల జడ. మల్లెపూల జడ ఎంత అందంగా ఉంటుందని మొగిలి పూల వాసనకి పొములొస్తాయట."

ఎదురింటి పిల్లమ తయ పెట్టానమన్నుంది పార్వతి. "పొములొస్తే వచ్చాయిలే!" అని విసురుగా కాంత వెళ్ళిపోయింది.

పార్వతి మట్టుకి అనందపడింది.

ఆరు వెలలు గడిచాయి,

జానకి తన తల్లిని, తండ్రినీ చివరికి పార్వతిని కూడా గుర్తు పడుతోంది. వీళ్ళల్లో ఎవ్వరిని చూసినా బోసినోటితో నవ్వుతోంది. పాకడం, అంకాడడం కూడా నేర్చుకుంటోంది.

ఓ రాటి పాయంప్రతం తండ్రి ఒక అట్ట పెట్టె తేవడం పార్వతి చూసింది. ఆడుకుంటున్న జానకి పదిలేసి తండ్రి వెనకాలే యింటోకివచ్చింది. అట్టపెట్టె తెరుస్తున్న తల్లి పక్కనే కూర్చుంది.

తలి అట్ట పెట్టెను విప్పింది.

రకరకాల ఆటవస్తువులు కనబడ్డాయి పార్వతికి. చిన్నారి పెదవులపై చిరునవ్వు ఆటుమంచి ఇటు కదిలింది

ఎన్నోరోజుల్నుంచి బొమ్మలతో ఆడుకోవాలని బొమ్మరిల్లు కట్టుకోవాలనుండేది పార్వతి మనస్సులో కృతజ్ఞతా పూర్వకంగా మెత్తటి కమ రెప్పల్ని ఎత్తి తండ్రివంక చూసింది.

ఇంతలో కాంత గుర్తు కొచ్చింది పార్వతికి.

"కాంతకు అన్నీ బొమ్మలు చూపించాలి. తన దగ్గర ఉన్నాయని మిడిసి పడుతుంది. కాంత తమ్ముడితో ఆడుకోకముందు తనతోఆడుకునేదిగా అప్పుడు ఎన్నో బొమ్మలున్నా అసలు చూడనిచేదేకాదు. అప్పుడు మట్టుకి ఎప్పుడో దొంగతనంగా బొమ్మలన్నీ ఎత్తుకపచ్చి ఏదైనా కావిలో పడేదా మనిపించింది".

తనకు బొమ్మలున్నాయని చెప్పటానికి బయటివైపు పరుగెత్తింది పార్వతి

మరుసాడు మధ్యాహ్నపూట పడుతున్న జానకి ముందు బొమ్మలు వేసుకుని కూర్చున్న తలిని చూసేసేగాని బొమ్మలు గుర్తుకు రాలేదు. తల్లి పక్కనే నివరంగా ఒక్కొక్కటే చూస్తూ కూర్చుంది.

కీ యివ్వగానే పరుగెత్తే రైలు రైలు ఇంజిన్ కావల్సిన రైలు పట్టాలు కొంత దూరంతో నే తనసంతట తాను నడిచే చిన్నకారు గుడ్డు మిటకరించే చిన్న రబ్బరు బొమ్మ ఇంకా ఏవేవో ఉన్నాయి.

ఆ బొమ్మల్ని [illegible] పడ్డ [illegible]. [illegible] చూసి [illegible] తల్లి [illegible] పడడం పార్వతి గమనించింది.

పార్వతి మనస్సులో ఆలోచనతో చూసింది.

"తన్ను ఎన్నిపార్లు అడిగినా మూడు కాళ్ళ సైకిలు తప్పితే కాని జానకి అడక్కుండానే బొమ్మలు కొని పెట్టారు ఆడుకోవడానికి."

"అమ్మా! అక లేపోంచే!" అంది.

పొద్దున చేసిన పూరీ అయ్యాయి తిందువుగాని రా!"అంటూ లేచివచ్చేటైపు నడిచింది.

అంతవరకు బొమ్మల్తో ఆడుకుంటున్న జానకిని పడుపు తట్టి లేపింది.

కూతురి పడ్డువిని సీత వెనక్కి తిరిగి చూసింది. రెండు పెళెకి టిటికీగా కనబడే కన్నులో జానకి వేలు యిరుక్కుంది కూతురివెలుపు మెలి గా లాగిచూసింది చిన్న చిన్న వెళ్ళు ఎర్రగా కందిపోయాయి. పార్వతి తల్లిపక్కనే నిల్చుని చూస్తోంది. ఎర్రగా కందిపోయిన చేతి వేళ్ళు పడుతున్నాయనిపించింది సీతకు తన చేతో అచిన్నారి చేతి వేళ్ళను రాస్తూ ఎత్తుకుని అటు యిటు తిరిగింది కొంత సేపు అయినా జానకి పడుపు మానలేదు.

"అమ్మా! అక లేపోంచే!" కడుపులో తుణం తుణం పెరిగే ఆకలి పార్వతి పోట నలిగించింది "ఉండవే! అంతలు పక్క అది గుక్క తిప్పుకోకుండా పడుస్తుంటేనువ్వేమో ఆకలి ఆకలి అంటూ వాంటపడుతున్నావు. అంతగా ఆక లేపైతే డబ్బాలో పూరీలున్నాయి తీసుక తిను అన్నది తల్లి విసుగ్గా.

ఆకలి పార్వతిని వంటింటోకి నడిపించింది. గోడ వారిగా నిల్చుంది.

తన కంటె జానెడు ఎత్తులో ఉన్న గూట్లోని పెట్టెతీసుకోవడానికని మునివేళ్ళ మీద నిల్చుని తుణకం కోసం కాంత ఎత్తు పెరిగి గూట్లోని ప్లేటు అందుకుంది.

మామూలు పరిస్థితికొచ్చేటప్పటికి నీతిలోని పేటుజారి కిందపడి చప్పుడయింది. గుక్కతిప్పక యేడ్చి యేడ్చి అన్నదెక కుమకుపట్టిన జానకి అవస్థకుడి పిల్లోని నుళ్ళి పడ్డు మొదలెట్టింది.

తల్లికి బాగాకోపం వచ్చింది

గబగబా వంటింటోకి వడి చి గోడ వారగా నిల్చున్న పార్వతిని కోపంగా చూసింది ఎందుకే! ఇవాళ్ళ లాపనిపించుకుతిరుగుతున్నారిద్దరు. బాలు నేళు వచ్చి బాటుకతినడం ఖాతరాదు. మాటలు మాత్రం మట్టాడకావు?"

పార్వతి పలకాడలేదు. దీనంగా చూస్తూ నిల్చుంది.

తల్లి డబ్బాలోని పూరీలు తీసి ప్లేటులో పెట్టి యిచ్చినా పార్వతి తీసుకుని తినలేదు.

తల్లికి యింకాకోపం రెచ్చిపోయింది.

"తినమన్నాసూనా! యింకా ఎందుకు మూతి? ఆకలైతే నువ్వేతినుటావు?అని అనుకుంటూ ముందుగదిలోకి వెళ్ళిపోయింది.

పార్వతిలో ఆకలి పెరిగింది.

చప్పుడుకాకుండా మెలిగా కదిలి ప్లేటుముందు కూర్చుంది పూరీని విరిచి తింటున్నప్పుడు కన్నీళ్లుజారి గొంతులో చాక్కున్నాయి.

గతం గుర్తుకొచ్చింది.

ఇప్పుడిప్పుడు తనతల్లి తినిపించడం మానేసింది కాని ముందు మూడు పూటలు చంకనఎత్తుకొనిపొలంలోకి తినిపించి మెత్తటి గోర్వెచ్చటి అన్నాన్ని ముద్దలు చేసి తినిపించేది. రాత్రిపూట మబ్బుల్ని, చందమామని చుక్కల్ని చూపిస్తూ తినిపిస్తుంటే కోంతలు కొడుకు తినేదితను. పాయంప్రతంపూట గుడికో, బజారుకో తలి తోపాటు వెళ్ళేదితను.

ఇప్పుడు ఎక్కడికి తీసుక వెళ్ళదు తనతో. ఎక్కడికైనా వెడుతున్నాతీసుక వెళ్ళదు." మా పార్వతి మంచిది. ముందులా లేదు. చాలా బుద్ధిమంతురాలు"అని పక్కింటావిడతో మాట్లాడుతూ తన వెపు "మన్ను మంచిదానవు కదమ్మా! ఇప్పుడేవచ్చేస్తాను. ఇక్కడే ఆడుకో ఎక్కడికీ వెళ్ళకు"అని చెప్పేసి వెడుతుంటే చేతిలో ఒకాయిడి పడేసి నవ్వుకుంటూ వెడుతుంది.

"అబ్బా! బజారుచూసి ఎన్ని రోజులయిందో? ఈ పాడి అమ్మ వెడుతుంటే మొండిపట్టుపట్టి అమ్మతో బజారుకి వెళ్ళాలి"అని అనుకుంటుండగానే పార్వతి ఆలోచన తెగింది.

"యింకో పూరీయివ్వనా?

నోటోనిపూరీని నములుతూ వద్దని తలూపింది. తండ్రితెచ్చిన బొమ్మల్తో ఆడుకోవడానికి ఎన్నిపార్లు ప్రయత్నించినా పార్వతి విఫలురాలయింది. ఆడుకోవడానికి బొమ్మలదగ్గరికి వెళ్ళినప్పుడల్లా జానకి ముట్టుకోనిచ్చేది కాదు. ముట్టుకున్నప్పుడలా పడ్చేది. జానకి పడ్చినప్పుడు తల్లిబాలుగు చిరాట్లు పెట్టి కొట్టేది

పార్వతిమనస్సు అమాయతోకుతకుతలాడింది.

తను ఎన్నోరోజులుగా దేవుణ్ణికిదండం కొడితే తనతోపాటు ఆడుకోవడానికి పుట్టిన చెల్లెలు గర్భవిరోధిలాగాతయారయిందనిపించింది. తనని ఎత్తుకొని తిరిగే తలి కి తనమ దూరం చేసి అస్థానే చెల్లెలుఉండటం పార్వతి సహించలేకపోయింది. విలవిల గిలకుంది. ఆ సమయంలో జానకి తన చెల్లెలులాకాకతువులా కాంతలాగనపడి చెలెల్ని చూసినప్పుడల్లా పార్వతిలో అసహ్యా పెరుగుతోంది

"పాడు! రేపువ చే తెమ్మనాని"

ఎన్నడు అడిగినితీర్థ తినమ [illegible]

ఈవిధంగా ఆడగడంతో పార్వతిఆశ్చర్యపడింది. కళ్ళువిప్పార్చి అలాగే చూస్తూ నిల్చుంది.

"ఏయ్! మొదు నిన్నే!"

పూ అంది తెప్పరిల్లుకుని.

"రోజు నన్ను అడిగి చేస్తున్నావా? లేపటివరగతి చెప్పటానికి"తల్లి తనను ఎదురుకు అడిగి దో పార్వతికి తలియ లేదు.

కూతురి మాటలతీరుకి విస్తుపోయింది తల్లికి.

"లేపు నిపుటినరోజు తల్లి!అందుకే" పార్వతికళ్ళలో ఆనందం కదిలింది మాట్లాడక పూరుకుంది.

మర్నాడు పొద్దున్నే కూతురి తలంటింది. బొబ్బట్టు లెగోడిలు భోజనం చేస్తున్నప్పుడు వడ్డించింది.

ప్రత్యేకంగా పార్వతి పెడికంచంలో అన్నం తింది.

ఆరోజు తల్లి తనవట్ల చూపుతున్న ఆప్యాయత, ప్రేమ-పార్వతికి గతాన్ని గుర్తుకు తెచ్చింది.

మధ్యాహ్నపూట పార్వతికి గగ్గరగాకూర్చుని తాను తిపూలజడకుట్టింది పాయంకాలం తొడుక్కొమ్మని కొత్త పరికిణి జాకెట్టుయిచ్చింది.

పేరంటానికి వచ్చినపాళ్ళకి తనచేత చినగలు పట్టుయిప్పించడంతో పార్వతి ఆనందపడింది.

"ఈరోజు మాపార్వతి పుట్టినరోజు" అని అందరితో చెప్పడంవల్ల పార్వతి సిగ్గుపడింది. పార్వతి కళ్ళపెట ఆనందబాష్పాలు జలజల కొత్తపరికిణీలోకిజారిపోయాయి.

అప్పుడే బయట గుమ్మంలోపలికివస్తున్న తండ్రి చేతిలోవున్న చిన్నసైకిలుచూసి పరవశంతో పార్వతి ఒక అడుగు ముందుకువేసింది.

లోపలికి తెచ్చిన సైకిలు చుట్టూ ఆటంకాడుతూ పరీక్షగావింతగాచూసింది జానకి.

ఆరు పడుపెలంలుగా చూస్తున్నచెలెలి మనస్సుని గుర్తుపట్టింది

"తరాత్రి పడుకుపేవరకు చెలెల్ని ఆడుకోని నైసరి. రేపటున్నంత తవే సైకిలుతొక్కుచు" అనుకుంది.

తలోలోపల చెలెలిమీదకోపంపుబ్బాన పైనమాత్రం చెలెపూసిన కత్తిలాగా కలువుగొలువుగా తిరిగింది.

ఎప్పటిలాగ చాలా ఆలస్యంగా తెల్లవారిందనిపించింది పార్వతికి.

ఆరోజు కూడా పార్వతి సైకిల్ని తొక్కలేకపోయింది.

అటు బొమ్మలతోనూ, ఇటుసైకిలుతోనూ జానకిఆక్కసు ఆడుకోనివ్వడం లేదు.

"ఈ జానకికి సైకిలుతొక్కడం రాదు చేతు సైకిలుతొక్కుచుంటేపోని ఆడుకోని అని పూరుకోడు. తనకి సేతకాదు. చేతనయిన వాకుయివ్వదు. ప్రతిరోజు అది పడుకుబ్బాక సైకిలు తొక్కుకోవాలి"అనుకుంది పార్వతి

ప్రతిరోజు ఎప్పుడు మధ్యాహ్నం వస్తుందా? అక్కా జానకి ఎప్పుడు పడుకుంటుందా అక్కా ఎదురుచూసేది. అంతకుముందు సైకిల్నితను ఎప్పుడుఎలా వుపయోగించుకోవాలో పార్వతికిమ్మరింలేదు. తన చక్కటి ఆలోచనకు తనే మురిసింది. జానకిపడుకున్నసమయంలో సైకిల్నిలోపలికి చేరవేయడం చేస్తుకుంది పార్వతి.

పది పదిహేనురోజులు కొంతవరకు పార్వతి పంతం నెగ్గింది.

ఒకరోజు జానకి మధ్యాహ్నంపూట పడుకోలేదు. పార్వతికేమి స్ఫురించలేదు. ఈరోజింకా ఇదిపడుకోలేదే?అని గొణిగింది. ఎటూతోచక బయటికి నడిచింది కొంచెంసేపయ్యాక రివ్వునగాలిలా దూసుకవచ్చింది యింటోకి.

"అమ్మా! కాంతసైకిల్ని కెమ్మంటోందే? తీసుకెళ్ళనా?"

తన ఇంగితాన్ని తల్లి గ్రహిస్తుందనే ఈమాటల్ని పార్వతి తల్లిదగ్గరదేళించింది.

తల్లి తనపనిలో లీనమవడంతో తన మాటనినివినిపించుకోలేదని విసుక్కుంది నేరుగా పక్కగదిలోకి వెళ్ళింది.

పార్వతి చెలెల్నిచూసి నిర్ఘాంతపోయింది తుణంలో తన ఆలోచన పనివ్వదని విగురుకపోయి బొమ్మలా నిల్చుంది

అక్కడ జానకి పచ్చిరాని కదలికతో సైకిలుతో ఆడుకొంటోంది. పార్వతిని చూడగానే కిలకిలనవ్వింది. చెలెలి నవ్వునిచూసి పార్వతి సైకిల్ని తన వైపు తిప్పుకుంది మెలిగా. జానకి సైకిల్ని వదలక దానితోపాటేతనూ కదిలింది. పార్వతిమరి తవేగగా సైకిల్ని ముందుకు తోసింది. అప్పుడప్పుడే తప్పటడుగులు వేస్తుకుంటున్న జానకి ఆకుడుపుకి కింద పడింది. దెబ్బతగలడంతో జానకిఓర్చుకోలేక ఏడుపుని అందుకుంది. ఏడ్పని చెసుకుంటున్నసరి కూతురి ఏడ్పు వినలేక గావే వేగగా పరుగెత్తింది ఆగదిలోకి. పడుతున్న జానకిని ఎత్తుకుని పక్కకి తిరిగిచూసేసరికి తలుపుకి అవతల సైకిలుతోపాటు పార్వతిఅగుపడింది. కూతురి మోకాళ్ళకు నిమురుతూ జానకిపడ్పుకి కారణం గ్రహించింది.

ఫలితంగా పార్వతిపై ఆగ్రహం—

"మిట్ట మధ్యాహ్నంవేమిటీనీఆటలు? పాయంకాలంఅడుకోవచాదారాదు. అసలిల కొంప మునిగినట్టు ఇప్పుడే దాని దగ్గర్నుండి సైకిలుతీసుక వెళ్ళాలా?హోయిగా నవ్వుతూ ఆడుకునేదాన్ని పర్యవేక్షగా ఏ రోగం పుట్టింది నీకు?"

పార్వతిపొగ [illegible] పుట్టి [illegible] పడుతు పడుతూ [illegible] ముందుకు నడిపించింది. సైకిలుపై చేలుచూపు నిల్పి కేవలదీకరించుకున్న జానకితల్లి ఒడిలో నే దిగుకుకుపోయి గొంతు చించుకుంది.

ఇటు పార్వతిని అటుజానకినికూడా సముదాయించలేకపోయింది చిన్నవిషయమే కాద్దాంతమైంది చెల్లెల్ని సముదాయించడం తల్లికి చాతకాదనుకుంది పార్వతి తనచెందురు అక్క అరంచేతు బోదసుకుమటుంటూ చిన్నారి జానకి మనసు.

మూడెళ్ళునిండిన పార్వతి పరిస్థితిని అంచేసుకోలేకపోయాక పరిగా ఏదాదయిన నిండిని జానకి మాత్రం ఎలా అర్థం చేసుకోగలదనిపించింది సీతకి

కొంచెంసేపటికి సైకిలిచ్చి చెల్లెల్ని వదాయించలేని పార్వతిని కసిరింది సీత

సీతలోని అగ్రహం బహిర్గతమయింది.

సీత అంతరంగంలో అంకురించిన కోపమే పార్వతిని బాదింది కోపం తలలోంచి కళ్ళల్లోంచి క్రమంగా తేతలోకి జారి పార్వతి చివుని అటుకుంది.

"పాడుదెళ్ళుగా తన ఒంటిమీద పేనాడు దెబ్బపడలేదు. ఈరోజు ఈసైకిలు మూలంగా బాదు జానకి మూలంగా అమ్మ తనను కొట్టింది. పార్వతి మనసు స్వగతం పలికింది. పార్వతి మనస్సులో చెల్లెల్ని కోపగించుకుంది.

"సైకిలేగా మీ పడ్డులకు మూలం. అదే లేకపోతే గొడవలేదు. చేసైతే కొనితెచ్చేదాన్ని కాదు. అయినకు ఈ గొడవలన్నీ తెలియక పట్టుకొచ్చారు. పిల్లలు వంతోమిస్తారని సైకిల్ని అటు కెక్కిస్తాను. ఇంక దేనితో ఆడుకుంటారో ఆడుకోండి." అని బాకీతో తలుపుని అవతల ఉన్న సైకిల్ని మోకుతో వెళ్ళి అటుకుమిదికి ఎక్కించేసింది. అటు తరువాత జానకి సైకిల్ని గురించి మరిచిపా పార్వతి మాత్రం పరవశలేదు.

చెల్లెలి మూలంగానే సైకిలు అటు కెక్కింది. లేకపోతే తమ పోయిగా ఆడుకునేది,

చెల్లెలిమీద కోపం అసహ్యంగా మారింది. ఆతరువాత కసిగా మారింది.

నిర్మలంగా ఉన్న జానకితో ఆడుకోలేకపోయింది. మభావంగా ఉండడం మంచిలో కెడుతో తెలుసు కోలేకపోయింది. ఆపాటి సంఘటన మంచికోసుకోలేకపోయింది. తనని సైకిల్ని పిడరిసిన జానకితో సరిగా మాట్లాడలేకపోయింది. అప్పుడప్పుడు పార్వతి లోచి కసి పైకి ఎగదోసి చూసేది. పార్వతి అంతరంగంలోని కోపం జానకిని హింసించాలా లేక తనకు అనుకూలంగా మార్చుకోవాలా అని తేల్చుకోలేకపోయింది. పార్వతిని చూడగానే నవ్వే జానకి చిరునవ్వులో అమాయకత్వం ఉంది. చెల్లెలు ఒక విధంగా తనను గేలి చేస్తోందనే భావించేది. పార్వతి మనస్సు చెలెలిపట్ల అమాయతో నిండేది. జానకి కంటో పలుసారు బాలిలోని నుళ్ళులా కనిపించింది.

జానకి పుట్టాక తలి తనతో ఆడుకోవడంతను ఆడించడం మానుకుంది. యి తకుముసుపు తనతో వున్నటుగానే అచ్చం అలాగే జానకితో వుంటుంది. తనను పూర్తిగా వదిలేసింది రెండు పూటలు కూర్చోబెట్టి పడ్డ పుంది తప్ప పథ్యాన్నా పెప్పుడూ "పాడు! చెలెలు పడుస్తోంది. కాస్తంత పెట్టుకతినవూ! అవో లేపాకో చెల్లెలితోపాటు తను పడుకోవడమో ఆడుగుతోంది" పార్వతి గిన్నాన్ని నెనరుపెసుకుంది.

* * *

"పచ్చి కుకారం రోజు బాపుడటండి. మన జానకికి అన్న ప్రాశన చేయాలి" అంది సీతాపతికి అన్నం పడ్డిస్తు.

"పరే అలాగే కానియి" అంటూ భోజనం సుగించాడు.

* * *

"పార్వతికి చెలెలిపట్ల పట్టరానంత కోపంగా వున్నా పైకి మాత్రం ఏమీ అనలేకపోయింది. కాంత తన తమ్ముడితో ఆడుకుంటున్నప్పుడు చూసి నిల్చునేది పార్వతి తనకు కూడా జానకితో ఆడుకోవాలనిపించేది. కాని గతం గుర్తుకొచ్చి అప్పటి మండుకొచ్చేది అయిన జానకికాని దానికి తిట్టుకోవేది పార్వతి.

వారం గడిచింది

రాత్రి తెల్లవారింది.

ఆవాడే శుక్రవారం—

ఆవాడే జానకికి అన్నప్రాశన.

సీత తన పద్ధతిలో పనుజన్నీ చేసుకుంటోంది. పొద్దున్నే జానక్కి తలంటి నీళ్ళు పోసింది. కొత్తగౌను తొడిగింది. పార్వతికి తలంటు పోసి యింక తను వంటపని కనిపించేటంట్లోకి వెళ్ళింది.

భోజనానికి కూర్చోవడానికంక పది హేను నిమిషాలే వ్యవధి. యింట్లో ఏదైనా ఆదృశ్య శక్తి ప్రభావంవల్ల ప్రశాంతత పర్వదేచేమోనన్న అనుమానం సీతాపతికి కలుగకపోలేదు. అంత వరకు రాత్రి నిద్ర పట్టక పడుకున్న జానకి పడుకుస్తూ లేచి కూర్చుంది. ఎక్కడికో ఆడుకోవడానికి వెళ్ళిన పార్వతి తల్లి పిలుపుతో భోజనానికని యింట్లోకి వచ్చింది.

తండ్రి పక్కన పార్వతి లోజనానికి కూర్చుంది.

సీత అన్నం వడ్డిస్తూ వెండికంచంలో మెత్తగా చేసిన అన్నం పాలు కలిపి జానకికి తినిపించడానికి ప్రయత్నించింది.

సరిగ్గా అదేసమయ. లోపలే పార్వతికి పెడికంచంలో తినాలనిపించింది. అదు కని అన్నం తింటుకుంటూ మూగిగా చూస్తు కూర్చుంది.

"యింకా తిన వెదుకే? పంతక్కు నయింది?" అని పార్వతిని చూస్తు అడిగింది. "అమ్మా! పెడికంచంలో తిటాను" తలిమీద జాలుగా గొణిగింది పార్వతి.

"యిప్పటికి అదులో తినేసెయ్యి పాయం కాలం పెడికంచంలో తిందువుగాని" కూతుర్ని సముదాయించి ధోరణిలో అంది.

అయినా పార్వతి వినలేదు. పట్టుదల పెంచుకొంది.

"ఏమి లేని పట్టుదల ఈ పూటకి అదలో తినితీరాలేదా. అంతగా గొంతు చించుకుని ఏడుస్తావెందుకు?" సీత ముఖంలోని ఏమ కాయించు కోపంగా మారింది. కొద్ది క్షణాల్లో కోపం మరోమెట్టుపైకి చెల్లింది.

తనకి అమ్మకి మధ్యగా నిల్చున్న జానకి చచ్చిపోతే బాగుండునని పించి పరేదో గొణిగింది.

జానక్కి మెత్తటి అన్నం తినిపిస్తున్నదలా తేచి చెయ్యి కడుక్కుని పార్వతి వీపు చిట్లగొట్టింది

పార్వతి పెడికంచంలో తినడం మాట దేవుడెరుగుకాని పార్వతి మాత్రం ఏడుస్తు ఏడుస్తూ ఏడ్వకుండా నిద్రలోయింది.

ఎంతసేపు పడుకుందో పార్వతికి తెలియలేదు. మేల్కొచేసరికి పొద్దు తిరిగింది. తలి పిల్వడంతో లేచి పెడాకాళ్ళు ప్రయత్నించింది. కాని లేక లేకపోయింది తూలిపోసాగింది

సీతవచ్చి చేయపట్టుకుంటేగాని నిలబడలేక పోయింది. కండు మూతలు పడుతున్నాయి. మూలుగుతోంది. పార్వతిని జ్వరం చుట్టుకున్నట్టు సీతకి తెలిసింది. తల్లి మనసు బాధపడింది.

జాగదానికని వేదిపాలలో గూరోజ కలిపి పార్వతికిచ్చింది. వేదిపాలుతాగేసి మళ్ళీ పడుకుంది. పొద్దున కొట్టవందుకు బాధపడుతూ సీత కూతురిదగ్గరే కూర్చుంది, ఒళ్ళంతా వేడిమిరింది.

ఆరాత్రి పార్వతి పక్కనే పాత్తుకుని పడుకుంది.

అంతఅర్థరాత్రిలోనూ పార్వతి పంతృప్తి పడింది.

ఆరాత్రి తెల్లవారకుండా ఉండాలని పార్వతి పని హృదయంలో కోరిక మిగిలింది.

(శివ పేజీ తరువాయి)

రు: 20/- వాయిదాలపై పొందండి

స్టాండర్డ్ (టాన్సిస్టర్ అతి వరల్డ్ 8 బ్యాండ్స్) 2 స్పీకర్లు (ఆటోమేటిక్ మోడల్), 2 సం: గ్యారంటీ, ఇండియాలోని ప్రతి పట్టణానికి. గ్రామానికి పంపబడును వేడి మీ ఆర్డర్లు బుక్ చేయండి లేదా ప్రాయండి ఆర్డర్లు బుక్ చేయటకుసమీపంలో కావలెను.

KUMAR ELECTRONICS (D.C.)
P.B. No. 1368: DELHI-6.

నూతన యౌవనము పొందుటకై ప్రసిద్ధులైన హకీం షాజీ

గారిని వేడే సంప్రదించండి:

వారు పపుంపత్వమును పోగొట్టుటకై, దాంపత్య బలహీనత మున్నగు రోగములకొరకు చికిత్సఅతిరహస్యము మరియు నమ్మకముగా చేయుదురు.

ఇతర భయంకరమైన రోగములు ఔషధముల చేత లేక ఔషధములను వాడకుండానే దెవి యొక్క ప్రత్యేక వరములో రంధ్రములేని వల్ల జారమునుకట్టి చేయుదురు.

సమయం:- ఉ: 9-00 నుండి రా: 9-00 వరకు ఏ దినము సెలవు లేదు.

దవాఖాన జీవన్ సుధార్

జ్యాములర్ ప్రాక్టర్స్ మొఘలాంకష్టు.
మోజంజాహి మార్కెట్
హైద్రాబాద్ -1 ఫోన్:- 44975

JUPITER ROLLING SHUTTERS



హైద్రాబాద్ -(అం.ప్ర)

పెండ్లికన్న ముందు

పెండ్లి తరువాతనైనా మీకెట్టి కారణమువల్ల పైశాస్త్రీపురుషసంబంధములైన గుప్తరోగములు వచ్చినయెడల 45 సంవత్సరముల అనుభవమును, పరిశోధనమును పొందిన డా: కౌపోన్ (GOVT. REGD.) గారిని సంప్రదించిన కొత్త యౌవనమును పుష్టిని పొందగలరు. మీకెట్టి సందేహము అవసరము లేదు. ఔషధములతోపాటు విద్యుత్ యంత్రములతోగూడా చికిత్స జరుపబడును. చికిత్స విషయములు రహస్యముగా నుంచబడును సంప్రదించు వేళలు ఉదయం గం: 9 నుండి రాత్రి 9.

కులీప్ మెడికల్ హాల్

మొఘలాంజాహి రోడ్.
హైద్రాబాద్ [illegible]

ఆంధ్రప్రదేశ ప్రభుత్వము

టెండరు ప్రకటన

సెం టి. ఎస్. S/REC/1967-68 పబ్లిక్ పర్చు కార్యాలయము
తెలంగాణా ఇరిగేషన్ ప్రాజెక్టు సర్కిల్, రెడ్ హిల్స్, హైదరాబాద్-4 (అం. ప్ర)

నీలు చేసిన టెండర్లు, రిజిష్టరు చేయబడిన కంట్రాక్టర్ల నుండి మరియు ప్రసిద్ధి గాంచిన సంస్థల (Forms of Repute) నుండి మూపరింటెండెంట్ టి. ఐ. పి. సర్కిల్ చే సాయంత్రము 3-00 గంటలలోపు ఈ క్రింద యివ్వబడిన తేదీన చేరేటందుకు ఆహ్వానింపబడినది. టెండరు అదే దినము సాయంత్రము -4((గంటలకు తెరువబడును. కంట్రాక్టర్లచే నియమింపబడిన ఏజంట్లు రావచ్చును.

వ.నెం.	పనిపేరు	కంట్రాక్టు పద్ధతి	పనిపూర్తి చేయుకాలము	ధరావతు రొక్కం	టెండరు పత్రముల విలువ	టెండర్ స్వీకరించే తేదీ	టెండరు పత్రము అమ్మకపు తేదీలు	టెండరు పత్రములు విలువతో ధరఖాస్తు స్వీకరించే తేదీ	Remarks
1.	పెద్దవాగు ప్రాజెక్టు కుడి మరియు ఎడమకాలవ తవ్వకము మరియు కట్టడములు. గడ్డగార్ వల్లి గ్రామము, జహీరాబాదు తాలూకా, మెదక్ జిల్లా. యస్.యల్ అరు వెలలు	రు. 6950	25-50	30-3-68	20-3-68 నుండి 25-3-68	16-3-68			

1. టెండరుపైన ఇవ్వబడినకాలములో ఆఫీసు పనిచేయుదినములలో సూపరింటెండింగ్ ఇంజనీరు. టి. ఐ. పి. సర్కిల్ హైద్రాబాదునుండి తీసుకొనవచ్చును.
2. టెండరు యివ్వని పరిస్థితిలోకూడ టెండరు విలువలు తిరిగి ఇవ్వబడదు.

సూపరింటెండింగ్ ఇంజనీర్ పి.డబ్ల్యు.డి.
తెలంగాణా ఇరిగేషన్ ప్రాజెక్టు సర్కిల్ హైదరాబాద్-27 (అం.ప్ర)

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

చిట్ టెండర్ నోటీసు

దిగువ కట్టడపు పనులు చేయుటకై రిజిష్టరైన కంట్రాక్టర్ల నుండి ప్రసిద్ధి వహించిన సంస్థల వద్దనుండి సీలు చేయబడిన టెండర్లు కోరబడుతున్నవి టెండరు ప్రతిదానికి నియమితమైన తేదీలలో పా: 3 గం: వరకు